మా ఆఫీసులోని ఫ్యాన్‌కు రజతోత్సవం చేయాలి.

సంస్థలు, వ్యక్తులు, కొన్ని ముఖ్యమైన సంఘటనలకు సంబంధించి - రజతోత్సవాలు, స్వర్ణోత్సవాలు చేసుకొంటున్నప్పుడు - ఒక ఫ్యాన్‌కు రజతోత్సవం జరపడం న్యాయమే. ఆ ఉత్సవం దాని నాణ్యత తెలుపుతుంది. దాని మంచితనం తెలుపుతుంది. దాని విశిష్టత తెలుపుతుంది.

మా ఆఫీసులో యిప్పుడు పనిచేస్తున్న ఫ్యాన్ కొనుగోలు చేసి 25 సంవత్సరాలు కావస్తున్నది. అందుకే దానికి రజతోత్సవం జరపాలి. అది అప్పటి నుంచి యిప్పటి వరకు ఆగకుండా (విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోయినప్పుడు మినహా) పని చేస్తున్నది. దాని నాణ్యత తెలవడం లేదా? ఏమాత్రం చప్పుడు లేకుండా అంతే నిశ్శబ్దంగా గిరగిరా తిరుగుతోంది. అది దాని మంచితనం చెప్పటం లేదా?

కొనుగోలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు దానిని రిపేరు చేయలేదు. అది దాని విశిష్టత తెలపటం కాదా?

కాలమ్ దిటని కథ

అందుకే దానికి సన్మానం చేయాలంటున్నాను.

ఉదయం 9 గంటల నుంచి, రాత్రి 10 గంటల వరకు నిర్విరామంగా పనిచేస్తూనే వుంటుంది. మా ఆఫీసు ఒకే ఒక హాలులో వుంది. ఫ్యాన్ ఒక్కటే వున్నది. ఎనిమిది టేబుల్స్‌పై కూర్చునే ఎనిమిది మంది ఉద్యోగులకు, మా దగ్గరకు వచ్చే సందర్శకులకు మొహమాటం లేకుండా చల్లని గాలి అందిస్తుంది.

ఫ్యాన్‌కు రజతోత్సవం

మా ఆఫీసుబాయ్ మైసయ్య దాని గురించి శ్రద్ధకూడా తీసుకోడు. కనీసం వారం రోజులకొక పర్యాయం దానిని శుభ్రంగా తుడువడానికైనా ముందుకు రాడు. మాలో ఒకరం ఫ్యాన్ కాస్త తుడవరా అంటే - ఎందుకు, "మంచిగ పని చేస్తోంది" - అంటూ సమాధానం చెబుతాడు. ఈ మాటలను మా ఫ్యాన్ వింటుందా. అయినా అది పట్టించుకోదు. మీట నొక్కగానే దాని పని అది నిశ్శబ్దంగా చేసుకపోతుంది. అది దాని మంచితనం.

మా ఫ్యాన్ సిల్వర్ కోటింగ్‌తో ఎరుపు గళంతో అందంగానే వుంటుంది. దాని కంపెనీ పేరు వ్రాస్తే వారికి ఉచితంగా ప్రచారంయిచ్చినట్లు అవుతుంది.

ఈ కథను చూసి - ఆ కంపెనీ వారు ఆరా తీసి - వారి ప్రచారానికి దీనిని మాడల్‌గా ఉపయోగించుకోవచ్చును. కనీసం ఆ కంపెనీ వారైనా మా ఫ్యాన్‌కు రజతోత్సవం చేయడానికి ముందుకు వస్తే సంతోషిస్తాం. దాని నిస్వార్థసేవకు, నిరంతరసేవకు గుర్తింపు వచ్చిందని ఆనందిస్తాం

పి.దామోదరస్వామి

డాక్టర్ కొమ్మూరితో ముఖాముఖి

ప్రశ్న: 'నెత్తుటిబొట్టు' సీరియల్ ఎంతో అద్భుతంగా వుంది. మీ మొదటి నవల ఏమిటి? మీరు ఇంతవరకు ఎన్ని నవల్సు రాశారు. మీరు ప్రశ్నావళికి జవాబురిస్తారని తెలియగానే చాలా సంతోషించాను.

— వి.గోవిందరాజులు, శ్రీకాకుళం.

జవాబు: థాంక్స్. మొదటి నవల 'పెంకుటిల్లు'. ఇంతవరకు నలభయి నవలలకు పైగా రాశాను.

ప్రశ్న: మీ సీరియల్ 'నెత్తుటిబొట్టు' చదువుతున్నాను. చాలా బాగుంది. నేటి రచయిత ఎక్కడో ఎప్పుడో జరిగిన సంఘటన ఆధారం చేసుకుని దాని మీదే సీరియల్ నవల వ్రాసి ప్రఖ్యాతిగాంచుతున్నారు. స్వంతంగా ఒక ఆలోచనపైన వ్రాయటం జరుగుటలేదు. ఎంతవరకు ఒకరిపై ఆధారంగా బ్రతుకుతుంటారు. ఎందుకండి ఇలాగ వుండడం. ఈ రచయితలపై మీ అభిప్రాయం తెలుపగలరు. ఇలాంటి రచయితలపై ఒక్క జవాబు ఇవ్వగలరు.

— పి.దుర్గాప్రసాద్, భద్రాచలం.

జవాబు: ఎక్కడో ఎప్పుడో జరిగిన సంఘటనల గురించి రచయిత ఆలోచిస్తే, ఆధారం చేసుకుంటే తప్పేముంది? మీ ఆరోపణకు అర్థం లేదు. పరిసరాలతో సంబంధం లేకుండా రచయిత ఆలోచించటం మొదలుపెడితే అది మీరంతా ఏమర్చించే కలల్లో తేలిపోవడమే అవుతుంది. ఈనాటి రచయితలు పాఠకులకు కావలసిన సరుకు అందించే సిద్ధహస్తులు

ఉత్తమ ప్రశ్న

ప్రశ్న: ఉత్తమ సాహిత్యం అంటే ఏమిటి? దాని ప్రభావం ప్రజలపై ఎంతవరకు వుంటుంది! ఒకవేళ దాని ప్రభావము వలన ప్రజలు చైతన్య వంతులవుతారా!

సురభి, ప్రసాద్, నెల్లూరు.

జవాబు: కళాత్మకమైన విలువలు లోపించకుండా, సహజత్వానికి దూరం కాకుండా ఆలోచనా స్ఫోరకంగా వుండే దాన్ని ఉత్తమ సాహిత్యమంటారు. దాని ప్రభావం వల్ల వెయ్యికి ఒక్కరయినా చైతన్యవంతులవుతారు. (నా 'హౌస్ సర్జన్' నవల చదివి ఇన్స్పిరేషన్ పొంది డాక్టర్లయినవారు, 'ఒకే రక్తం— ఒకే మనుషులు' చదివి మేనరికాలు చేసుకోవడం ఆపుచేసుకున్న వారు వున్నారు)

ప్రశ్న: మీరు డాక్టరైనంత మాత్రాన మీ నవలలోని పాత్రలు కూడా డాక్టర్లే కావాలంటారా? మీ మొదటి రచన ఏమిటి? అది ఎన్నో సం.ములో ప్రచురింపబడిందో కాస్త వివరంగా సమాధానమిస్తారని ఆశిస్తున్నాను.

బి.ఎస్.ఎస్. శ్రీనివాస్, కొత్తపేట, తుని.

జవాబు: జవాబు ఇంతకు ముందు ప్రశ్నలో వుంది.

డాక్టర్ కొమ్మూరితోముఖాముఖిలో 'ఉత్తమ ప్రశ్న'కు ఎన్నికైన వారికి డీలక్స్ పబ్లికేషన్స్, రామమందిరం వీధి, విజయవాడ వారు ప్రచురించిన ఈ క్రింది కొమ్మూరి నవలలలో ఒకటి పంపబడుతుందని తెలియచెయ్యటానికి సంతోషిస్తున్నాము.

1. గుప్పెడు వెలుగు 2. తోడూ-జోడూ 3. న్యాయానికి అటూ-ఇటూ 4. విరాజి 5. డాక్టరుగారి భార్య 6. హౌస్ సర్జన్ 7. హారతి 8. జాలిలేని జాబిలి 9. మేడలో నీడలు 10. విషవలయం

ఎడిటర్